విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:165 | volume: 1, Issue:165 | సోమవారం 12 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00

## సోమనాథ్ స్వాభిమాన పర్వ్ శౌర్య యాత్రలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ



**సోమనాథ్:** సోమనాథ్ స్వాభిమాన పర్వ్ సందర్భంగా నిర్వహించిన శౌర్య యాత్రలో పాల్గొనడం తనకు అత్యంత గర్వకారణమని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ యాత్ర దేశ ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.నిఈ సందర్భంగా గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ దేవాలయం రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన మాతృభూమి వీర సంతానాలకు ప్రధాని ఘనంగా నివాళులు అర్పించారు. ఆలయ పరిరక్షణ కోసం జరిగిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్మరణీయమని ఆయన అన్నారు.నివీరుల అదమ్య సాహసం, పరాక్రమం దేశ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తుందని మోదీ స్పష్టం చేశారు. స్వాభిమాన పర్వ్ ద్వారా దేశంలో జాతీయ గర్వం, ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.నిభారతదేశ ఆధ్యాత్మిక సాంస్కృతిక విలువలను కాపాడేందుకు జరిగిన ఈ త్యాగాలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధాని తెలిపారు. సోమనాథ్ శౌర్య యాత్ర దేశభక్తి భావాన్ని మరింత ప్రగాఢం చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎన్ రాం చందర్ రావుకు ‘స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2026’



**హైదరాబాద్:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నలభై ఏళ్ల ప్రజాసేవ□సంస్థాగత ప్రయాణాన్ని గుర్తిస్తూ తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాం చందర్ రావుకు ‘స్వామి వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2026’ను ప్రదానం చేశారు. ఈ సత్కారాన్ని తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు.నిఈ సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజు నారాయణ ముదిరాజుకు ఎన్ రాం చందర్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి చేసిన సేవలు, సంస్థాగతంగా చేపట్టిన కార్యక్రమాలు ఈ అవార్డుకు కారణమని ఆయన పేర్కొన్నారు.నిస్వామి స్వామి వివేకానంద ఆలోచనలను ఆచరణలో పెట్టుతూ, సమాజసేవకు అంకితభావంతో మరింత కృషి చేస్తానని ఎన్ రాం చందర్ రావు స్పష్టం చేశారు. యువతలో విలువలు, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## నిజామాబాద్‌లో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నిజామాబాద్:** జామాబాద్ పట్టణంలో సీఎం సహాయ నిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.నిఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి బలమైన అండగా నిలుస్తోందని చెప్పారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి కొనసాగుతోందని స్పష్టం చేశారు.నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందిపడుతున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరట కలిగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడు: కేటీఆర్




**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడని, అందుకే తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆనాటి వెనుకటి రోజులు తెస్తానని ప్రజలను భయపెట్టి, మోసం చేసేవారికే అధికారం ఇస్తారని ముందే చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే పని చేస్తున్నారని ఆరోపించారు.నితెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, వారి అనుచరులు కేటీఆర్ సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నేత కార్తీక్ ఇంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రెట్టింపు పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు, రెండు లక్షల ఉద్యోగాలు, పీఆర్సీ వంటి అనేక హామీలు ఇచ్చి ఒక్కదాన్నీ అమలు చేయకుండా ప్రజలను ఇరవై నాలుగు నెలలుగా మోసం చేస్తున్నారని విమర్శించారు.నిరాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆందోళనలు చేస్తున్న విషయాన్ని ప్రభుత్వం గౌరవించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతీ□యువకులను పిలిచి ప్రభుత్వం భరోసా ఇవ్వాలని, ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరారు. కేవలం మీడియా హెడ్‌లైన్ల కోసమే ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను తూతూ మంత్రంగా కాకుండా అమలు చేయాలని అన్నారు. దిల్‌సుఖ్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్ సహా పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.నిఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో బట్టల షాపు ప్రారంభానికి వెళ్లిన రేవంత్ రెడ్డి, పక్కనే ఉన్న గాంధీనగర్‌లో గతంలో నిరుద్యోగులతో సమావేశమైన ప్రాంతానికి వెళ్లలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల నియామక పత్రాలను తమవేనని చెప్పుకోవడం అబద్ధమని, ఆ అబద్ధాలు ఎక్కువ రోజులు నిలవవని అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలుదారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. హామీల అమలుపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేస్తూ, ప్రతిపక్షాలు, ప్రజలపై అనుచిత భాష వాడుతున్నారని విమర్శించారు.

## ఇరాన్‌కు అణ్వాయుధాలు అందించేందుకు సిద్ధం



**మాస్కో :** రష్యా భద్రతా మండలి ఉపాధ్యక్షుడు దిమిత్రి మెద్వెదెవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఇరాన్‌కు అణ్వాయుధాలు అందించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ నుంచి అధికారిక అభ్యర్థన వస్తే, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.నిఈ వ్యాఖ్యలు రష్యా□ఇరాన్ మధ్య కుదిరిన రక్షణ, వ్యూహాత్మక సహకార ఒప్పంద పరిధిలోనే ఉన్నాయని మెద్వెదెవ్ వివరించారు. రెండు దేశాల మధ్య ఇటీవల కాలంలో సైనిక, భద్రతా సహకారం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది.నిమెద్వెదెవ్ వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికపై తీవ్ర చర్చకు దారి తీశాయి. ముఖ్యంగా అణు నిరాయుధీకరణ, అణు వ్యాప్తి నిరోధక ఒప్పందాల భవిష్యత్‌పై ప్రపంచ దేశాల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంతో పాటు ప్రపంచ భద్రతా సమీకరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నదానిపై అంతర్జాతీయ సమాజం నిశితంగా గమనిస్తోంది.

## జూనియర్ జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో కేంద్ర భద్రతా దళానికి స్వర్ణ విజయం



**కటక్:** ఒడిశా రాష్ట్రం కటక్‌లో నిర్వహించిన ముప్పై మూడవ జూనియర్ జాతీయ ఫెన్సింగ్ పోటీల్లో కేంద్ర భద్రతా దళానికి చెందిన ఫెన్సింగ్ బృందం ఘన విజయాన్ని సాధించింది. ఈ పోటీల్లో లాన్స్ నాయకురాలు హిమాన్ని నేగి జట్టు ఈవెంట్‌లో పాల్గొని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు.నిసేబర్ విభాగంలో పోటీపడిన హిమాన్ని నేగి అసాధారణ నైపుణ్యం, చక్కటి జట్టు సమన్వయంతో ప్రత్యర్థులపై ఆధిపత్యం చెలాయించారు. కీలక దశల్లో ఆమె చూపిన ధైర్యసాహసం, సాంకేతిక ప్రతిభ జట్టును అగ్రస్థానానికి చేర్చడంలో కీలకంగా నిలిచింది.నిఈ అద్భుత విజయంతో హిమాన్ని నేగికి మరో గొప్ప అవకాశం లభించింది. ఆసియా స్థాయి జూనియర్ ఫెన్సింగ్ పోటీలకు భారత జట్టులో ఆమె ఎంపికయ్యారు. దేశాన్ని అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహించనున్న ఆమెకు కేంద్ర భద్రతా దళం శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

## మర్కుక్ మండల్ ఎస్ఐ దామోదర్ చేతుల మీదగా మనవార్త క్యాలెండర్ ఆవిష్కరణ..

**-అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన మనవార్త దినపత్రిక...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 11 మనవార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామం విద్యానగర్ కాలనీకి చెందిన సిద్దిపేట జిల్లా ఇన్చార్జి విజయ్ కుమార్,నిమనవార్త నూతన సంవత్సర క్యాలెండర్ ను మార్కుక్ మండల్ ఎస్ ఐ, దామోదర్, ఏ ఎస్ ఐ,రవీందర్, ఏ ఎస్ ఐ అమృత్ , నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా మనవార్త క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. మర్కుక్ ఎస్ఐ దామోదర్, మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలకు,ప్రభుత్వాలకు, అధికారులకు వారధిగా నిలుస్తున్నవి పత్రికలు అని అన్నారు. ఈ పత్రిక రంగంలో అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన మనవార్త దినపత్రిక అన్నారు. ప్రజలకు, అధికారులకు సారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుంటుంది అన్నారు.రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పత్రిక ముందుకు పోవాలని, మర్కుక్ ఎస్ ఐ, దామోదర్, తెలియజేశారు.



## ఉద్యమకారునికే 6వ వార్డు బీఆర్ఎస్ భీఫామ్ ఇవ్వాలి



**సిద్దిపేట జిల్లా, జనవరి 11, మన వార్త ప్రతినిధి** దుబ్బాక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలకంగా పనిచేసి కేసులకు జైలకు వెళ్లిన తుక్కయ్య బాల్ రెడ్డి,కి బీఆర్ఎస్ బీఫామ్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరుతున్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ. తనకు ఊహ తెలిసినప్పటి నుండి ఉద్యమ సమయములో నికేసీఆర్, కెసీఆర్ ఏ పిలిపించిన గత 20 సంవత్సరాల నుంచి ఒకే పార్టీ, ఒకే జెండా పట్టుకొని కరుడు గట్టిన కార్యకర్తగా పనిచేసిన వ్యక్తిని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఏ పదవి ఆశించకుండా నిజాయితీగా పని చేస్తున్నా నాయకుడి ని అని తనను గుర్తించి ప్రస్తుత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, తన కు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్ 6వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా బిఫామ్ ఇవ్వాలని కోరుతున్నారు.

## మిరుదొడ్డి మండల కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయం కోసం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,కి వినతి పత్రం



**సిద్దిపేట జిల్లా, జనవరి 11, మన వార్త ప్రతినిధి** మిరుదొడ్డి మండల కేంద్రంలో డిజిటల్ గ్రంథాలయం కోసం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,కి వినతి పత్రం ఇచ్చిన (బీసీ, ఎస్సీ, ఎస్టి, జేఏసీ, )జిల్లా నాయకులు ఎర్రోళ్ల దీపక్.మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు,కి డిజిటల్ గ్రంథాలయం ఐదు కంప్యూటర్లతో పునర్ ప్రారంభం చేయాలని విని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రానున్న కాలంలో డిజిటల్ మీడియా ఎక్కువ స్థాయిలో వినియోగంలో ఉంటుంది కావున ఐదు కంప్యూటర్ల ద్వారా ఫోటో వీడియో ఎడిటింగ్ కోడింగ్ అకౌంటింగ్ మల్టీ టాస్కింగ్ తదితర కోర్సులకు ప్రాక్టీసింగ్ కి చాలా ఉపయోగపడతాయి కాబట్టి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఒక డిజిటల్ గ్రంథాలయం ఐదు కంప్యూటర్లతో ప్రారంభించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల దీపక్, పెద్దమాతరి లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కనకయ్య, పుల్లూరి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

## చైనీస్ మాంజా వాడొద్దని డీఎస్పీ హెచ్చరిక

**-మాంజా నిల్వ ఉంచిన దుకాణాల పై కేసు చేసిన పోలీసులు...**

**జహీరాబాద్, జనవరి 11 (మన వార్త):** షేధిత చైనీస్ మాంజా విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా చర్యలు ఉంటాయని జహీరాబాద్ సీఐ శివలింగం, ఎస్ఐ కె వినయ్ కుమార్ తో కలిసి స్థానిక డిఎస్పీ సైదా నాయక్ హెచ్చరికలు జారీ చేశారు. ముందుగా జహీరాబాద్ ప్రాంత ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం చైనీస్ మాంజా విక్రయించడం, వినియోగించడం చేయరాదని సూచించారు. నిషేధిత నైలాన్, సింథటిక్ లేదా గ్లాస్ కోటింగ్ ఉన్న ఈ రకమైన మాంజా (చైనీస్ మాంజా) విక్రయించడం, నిల్వ చేయడం లేదా వాడటం పూర్తిగా నిషేధమని అన్నారు. కేవలం సాధారణ నూలు (కాటన్) దారాన్ని మాత్రమే గాలి పటాలకు వాడాలని పేర్కొన్నారు. చైనీస్ మాంజా పదునుగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారికి, పక్షులు ఈ దారంలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని, చైనీస్ మాంజా విద్యుత్ వాహకంగా పని చేయడంతో విద్యుత్ షాక్ తగిలే ప్రమాదం ఉందన్నారు. డిఎస్పీ ఆదేశానుసారం సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి దుకాణాలలో తనిఖీ చేసి, చైనీస్ మాంజా నిల్వ ఉంచిన దుకాణాల యజమానుల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వినయ్ కుమార్ స్పష్టం చేశారు.




## గుడిశెట్టి ప్రకాష్‌ను సన్మానించిన మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్

**గజ్వేల్ జనవరి 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య సీనియర్ నాయకులు గుడిశెట్టి ప్రకాష్ జన్మదిన వేడుకలు వైభంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆద్వర్యంలో గుడిశెట్టి ప్రకాష్ దంపతులను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న గుడిశెట్టి ప్రకాష్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని వారికి వారి కుటుంబానికి దైవ అనుగ్రహం ఉంటుందని అన్నారు



# వడ్డే ఓబన్న 219వ జయంతి..



**సిద్దిపేట జిల్లా జనవరి 11, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 14వ వార్డు లో అదేవిధంగా నిగ్రా,,వెంకటాపూర్ మం, జిల్లా సిద్దిపేట.రూరల్ లో వడ్డే ఓబన్న 219వ జయంతి నీ గణంగా నిర్వహించటం జరిదింది.నిఈ సందర్భంగా బహుజన లెఫ్ట్ పార్టీ, నాయకులు, శివరాత్రి, శ్రీనివాస్.దబ్బెట ఆనంద్, మాట్లాడుతూ నివడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు. ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో, రేనాటి పాలేగాళ్లకు (కంపెనీ)కి తవర్జీ అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి.ఆ పోరాటాల్లో ముఖ్యమైనది, నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు, బోయ చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్థవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న. నరసింహా రెడ్డి,కి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా సీరియస్ గా తీసుకుంది.నికనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో మర్యాద లభిస్తుందని . ఈ సంచార జాతి స్వతంత్ర వీరుడి, జన్మదిన వేడుకల్లో పాల్గొని, నివాళులు అర్పించి, అతని త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేశం,చందు, మహేష్ ,సందీప్, కార్తీక్, భాను ,ప్రసాద్, శివ, అంజన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సఫయ్ కార్మికులకు కుక్కర్లను పంపిణీ



**-గుర్రాల శ్రీనివాస్ రెడ్డి...**

**మధిర,జనవరి11( మన వార్త ):** మధిర పట్టణం లోని మున్సిపాలిటీ కార్మికులకు మకర సంక్రాతి సందర్బంగా రెడ్డి గార్డెన్స్ అధిపతి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,150 కుక్కర్లను సొంతం ఖర్చుతో కొనుగోలు చేసి మున్సిపాలిటీ సాఫయ్ కార్మికులకు అందచేశారు, సంక్రాతి పండగ ప్రతి ఇంట ఆనందంగా గడపాలని కోరుకుంటూనిఅందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు..నిఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా, మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్,అంజిరెడ్డి, రంగా శ్రీనివాసరావు, తన్నీరు రామకృష్ణ,, కరివేద సుధాకర్, సిద్ధంశెట్టి సందీప్ మొదలగు వారు పాల్గొన్నారు...

# పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**-కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి...**

**-ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మి...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెంకార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ ముగ్గుల పోటీలు



**మధిర,జనవరి11( మన వార్త):**మధిర సేవా సమితి ఆధ్వర్యంలో 25వ సంవత్సరపు ముగ్గుల పోటీలుని సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 25వ సంవత్సరపు ముగ్గుల పోటీలు నేడు మధిర పట్టణంలో మెయిన్ రోడ్ లోని టివియం హైస్కూల్ లో జరిగినవి.మహిళల్లో కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా గత 25 సంవత్సరాలుగా నిరంతరంగా ఈ పోటీలను నిర్వహిస్తూ సేవా సమితి ప్రజలలో ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు.నిపోటీలలో పాల్గొనే మహిళలకు రంగులు, ఇవ్వనున్నారు. ముగ్గుల పోటీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేస్తారు.మధిర సేవా సమితి సిల్వర్ జూబిలీ ముగ్గుల పోటీలు మధిరలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోటీదారులకు అభిమానులకు మధిర సేవాసమితి ని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి, సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన కాంగ్రెస్ నాయకుడు కావలి గోవిందునాయుడు



**పెబ్బేరు.జనవరి 11 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రం శ్రీ శ్రీచౌడేశ్వరి జాతర పురస్కరించుకొని ఆజాద్, హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పెబ్బేర్ ప్రీమియర్ లీగ్-16 మున్సిపల్ గ్రౌండ్ లో క్రికెట్ పోటీలు ప్రారంభమవుతున్న త్వరణంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శాఖా పూరంకావలి గోవింద్ తమ సొంత నిధులతో ఆదివారం పెబ్బేర్ మున్సిపల్ చెందిన యువకులకు క్రికెట్ కిట్ బ్యాట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడాలను రాణించాలన్నారు,మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి అన్నారు,ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సహిహాన్ని అందించిన కావలి గోవింద్ కు యువకులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం–ఎన్ సీ సంతోష్ నినిరూ 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి..



**గజ్వేల్ జనవరి 11 మన వార్త ప్రతినిధి** లక్షల రూపాయల వేతనం వదులుకొని రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తూ... తాత, తండ్రి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ వస్తున్న యువ నేత సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ గుప్త వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అరంగేట్రం చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. గత దశాబ్ద కాలంగా గజ్వేల్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఒక సంస్థ ద్వారా సేవలందిస్తూ వస్తుండగా, తాత దివంగత రాజయ్య గుప్త, తండ్రి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తల స్ఫూర్తితో వారి ఆశయ సాధనకు ఎన్నికల బరిలో దిగుతున్నట్లు ప్రకటించారు. పదవులు అధికారం కోసం కాకుండా బాధ్యతగా భావించే తమ కుటుంబ లక్ష్యం పేదల సంక్షేమమని స్పష్టం చేశారు. ఇప్పటికే యువతలో మంచి క్రేజీ ఉన్న సంతోష్ గుప్త గజ్వేల్ ప్రజలకు చిరపరిచితుడు కాగా, పేదల కష్టసుఖాలు, శుభ, అశుభ కార్యాలలో తన వంతు సహకారం అందిస్తూ ప్రజల మన్ననలు, ప్రేమానురాగాలు పొందుతున్న ఆయనకు చక్కటి భవిష్యత్తు ఉందని పలువురు స్పష్టం చేస్తుండగా, ఇప్పటికే గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వార్డులపై అవగాహన ఉన్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో తన తండ్రి రాజమౌళి గుప్తకు సంపూర్ణ సహకారం అందిస్తూ వార్డులలో మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్ తదితర సమస్యల పరిష్కారంలో ముందుండగా, వ్యక్తిగత పథకాలను వర్తింపజేసి పేదలకు చేరువైనట్లు సంతోష్ గుప్త పేర్కొన్నారు. ముఖ్యంగా గజ్వేల్ సమగ్రాభివృద్ధి కోసం రూ 50 లక్షల వేతనం వదులుకొని ప్రజాసేవలోకి వస్తున్నట్లు వివరించారు.

## లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**గజ్వేల్ జనవరి 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ లో ఇటీవల అనారోగ్యంతో కాటు మల్లమ్మ మృతి చెందారు విషయం తెలుసుకున్న తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు.వారితోపాటు తిమ్మకపల్లి ముదిరాజ్ సంఘం అధ్యకులు కాటు జయరాములు,బిఆర్ఎస్ యూత్ నాయకులు కాటు కళ్యాణ్, బిఆర్ఎస్ నాయకులు కొనమైన రాజు తదితరులు పాల్గొన్నారు

## సూరారం ఆటో యూనియన్ నూతన కమిటీ



**ఎల్కతుర్తి జనవరి 11 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో ఆటో యూనియన్ నూతన కమిటీని కమిటీని ఆదివారం అధికారికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ మరియు ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్లను మర్యాదపూర్వకంగా కలిసి అభివాదం చేశారు.నిఈ సమావేశంలో యూనియన్ కమిటీ బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా హింగే భాస్కర్, అధ్యక్షుడిగా మౌటం చంద్రమౌళి, ఉపాధ్యక్షుడిగా బుగ్గ తిరుపతి, కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా గడ్డం రమేష్ ప్రచార కార్యదర్శిగా ఎండి ఇమ్రాన్ (చోటు)లను నియమించారు.నిఅలాగే కమిటీ సభ్యులుగా చల్లూరి వేణు, భాస్కర్, సదానందం సంపత్ రమేష్ ఎండి హజ్ ఇమ్రాన్ మల్లేశం ప్రవీణ్ సదాశివుడు సురేష్ వెంకటేష్ శంకర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.నిఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేస్తామని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ యూనియన్ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## సీనియర్ జర్నలిస్ట్ మహేష్ చారికి పరామర్శ

**– టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్...**

**ఎల్కతుర్తి జనవరి 11 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారి కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో హనుమకొండలోని



ఓజస్ హాస్పిటల్లో చికిత్స పొంది తన స్వగ్రామం ఎల్కతుర్తికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ సీనియర్ జర్నలిస్ట్, మీడియా రిపోర్టర్ కందుకూరి మహేష్ చారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి పరామర్శించారు.నిఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, మహేష్ చారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయనకు ధైర్య సాహసంగా ఉండాలని ధైర్యం ఇచ్చి అధైర్య పడద్దని మేమందరం ఉన్నామని ముక్తకంఠముతో ఈ సందర్భంగా అన్నారు.అలాగే ఆయన పూర్తిగా త్వరగా కోలుకుని మళ్లీ జర్నలిజం రంగంలో క్రియాశీలకంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరి రాజన్న, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీరామోజు సతీష్ చారి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సదానిరంజన్ సిద్ధాంతి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు నల్ల రాజిరెడ్డి, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు అంబాల ప్రవీణ్, భాషబోయిన కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా ఔట్ డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 11 (మన వార్త ప్రతినిధి )** స్వామి వివేకానంద జయంతిహొని పురస్కరించుకొని భద్రాచలం పట్టణంలోని భగవాన్దాస్ కాలనీ లో నేషనల్ యూత్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ కాలనీలో ఔట్డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం సీఐ నాగరాజు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా సేవ్ భద్రాచలం యూత్ అనే సామజిక అవగాహన వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ ఎస్సై స్వప్న మాట్లాడుతూ, మొబైల్ అడిక్షన్ కూడా యువత భవిష్యత్తుకు తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించారు. సోషల్ మీడియా రీల్స్ వల్ల యువత తప్పుదారి పడే అవకాశం ఉందని, అలాంటి వాటికి దూరంగా ఉండి క్రీడలు, చదువు ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ దిశగా రక్షణ ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడతాయని ఆమె పేర్కొన్నారు. సమాజ అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్న డిపో యూత్ సభ్యులను ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మారావు,భూక్యా రంగ, చింతిర్యాల రవి, సున్నం భూలక్ష్మి, డా. మల్లేష్, టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, బత్తుల రమేష్, నరేందర్, బాలు, ఆనంద్, తాళ్ళ శివ, సున్నం వినోద్, కణితి నవీన్, యాలం సురేష్, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్లో ఈ వేస్ట్ స్పెషల్ డ్రైవ్నిసోమ, మంగళవారాల్లో ప్రత్యేక సేకరణ కార్యక్రమం

**–ప్రజలందరూ భాగస్వాములు కావాలి: డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు....**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనవరి 11 మన వార్త :** అల్వాల్ సర్కిల్ నగర పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట



వేస్తూ అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో ఈ వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) సేకరణ కోసం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ను సోమవారం, మంగళవారం రోజుల్లో నిర్వహిస్తున్నట్లు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు తెలిపారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.నివేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, పాతబడ్డ లేదా పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు పెద్ద ఎత్తున ఇళ్లలో పేరుకుపోతున్నాయని అధికారులు పేర్కొన్నారు. టీవీలు, ఫ్రిజ్లు, వాషింగ్ మెషీన్లు, మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, ల్యాప్టాప్లు, కంప్యూటర్ భాగాలు, మిక్సీలు, ఫ్యాన్లు తదితర వస్తువులు ఈ వేస్ట్గా పరిగణించబడతాయని వివరించారు.నిఇలాంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిపి పారవేయడం వల్ల నేల, నీరు, గాలి కాలుష్యానికి దారితీస్తుందని, దీంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ఈ వేస్ట్ను శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, రీసైక్లింగ్కు పంపించేందుకు ఈ స్పెషల్ డ్రైవ్ను నిర్వహిస్తున్నామని తెలిపారు.నిఈ కార్యక్రమంలో భాగంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల వద్ద ప్రత్యేక ఈ వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ ఇళ్లలో మూలన పడేసి ఉన్న, ఉపయోగం లేని ఎలక్ట్రానిక్ వస్తువులను సమీపంలోని సేకరణ పాయింట్లకు తీసుకువచ్చి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ని"ఇళ్లలో అనవసరంగా నిల్వ ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా సేకరించి, అనుమతి పొందిన రీసైక్లింగ్ సంస్థలకు పంపించడం ద్వారా పర్యావరణానికి కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. ఈ వేస్ట్ స్పెషల్ డ్రైవ్ ద్వారా కాలుష్యం తగ్గి, నగరం మరింత పరిశుభ్రంగా మారుతుంది" అని డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు.నిఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి పారిశుధ్య సిబ్బంది, జిహెచ్ఎంసి అధికారులు ప్రత్యేకంగా నియమించబడ్డారని తెలిపారు. సేకరించిన ఈ వేస్ట్ను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రాసెస్ చేసి, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.నిఈ వేస్ట్ నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెరగడం అత్యంత అవసరమని అధికారులు అభిప్రాయపడ్డారు. సాధారణ చెత్తతో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేయకుండా, జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ప్రత్యేక సేకరణ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా అపార్ట్మెంట్ సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలు, వాణిజ్య సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిస్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు ఈ వేస్ట్ స్పెషల్ డ్రైవ్కు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. అల్వాల్ను శుభ్రమైన, హరిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు జిహెచ్ఎంసి చేపడుతున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.నిజిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేస్ట్ స్పెషల్ డ్రైవ్ ప్రజల సహకారంతో విజయవంతమైతే, అల్వాల్ సర్కిల్ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన దోహదం లభించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందించగలమని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భద్రాచలం, జనవరి 11. ( మన వార్త ప్రతినిధి).** ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భద్రాచలంలో ఘనంగా జరిగాయి. సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముర్ల రమేష్ రెడ్డి, సంఘం ఆవిర్భావం నుంచి కొండరెడ్ల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో జాతి అభివృద్ధి కోసం కొండరెడ్లు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసుల హక్కులు, చట్టాల అమలు కోసం ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. కొండరెడ్లకు విద్య, ఉద్యోగ రంగాల్లో ప్రాథమిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కథల రామిరెడ్డి, చిప్పల కొమ్మిరెడ్డి, వేట్ల ముత్యాలరెడ్డి, బొల్లు వెంకటేశ్వర రెడ్డి, గుఱుగుంట్ల బాబురెడ్డి, ముర్ల కనకారెడ్డి, సూట్రు రామరావు రెడ్డి, రాజిరెడ్డి, పూసుకుంట సర్పంచ్ రాజరెడ్డి, రెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఉమ్మలా దూర్గారెడ్డి, రాజరెడ్డి, నడపల సొమరాజురెడ్డి, వేట్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న వైద్యులు..



**ఇల్లందకుంట, జనవరి 11, (మనవార్త ప్రతినిధి):** బాధిత కుటుంబానికి వైద్యులు ఆర్థిక సహాయన్ని అందించి నిఉదారతను చాటుకున్నారు.నిమండలంలోని చిన్న కోమటి పల్లె గ్రామానికి చెందిన అర్ ఎం పి వైద్యుడు తిరునగరి వేణుగోపాల్ సతీమణి వైష్ణవి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్నీ జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో ఆదివారం వైద్యులు పరామర్శించారు. అనంతరం వైష్ణవి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ వేణుగోపాల్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించి ఆయురారోగ్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన వైద్యులు రూ 40 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమములో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మండల జయమూర్తి, వేముల అశోక్, సలీం పాషా పంజాల తిరుపతి,, ధీటి భీమన్న, కొడం శంకర్,నాగేశ్వర్ రావు షిండే,ఆశం రాజేందర్, హరి,శీను,చిరంజీవి, దామోదర్,తుక్కరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు మెదక్ జిల్లా నుండి 11 మంది ఎంపిక...



**చేగుంట జనవరి 11ని ( మన వార్త ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా బోయిన్పల్లి లోని స్కై ఫుట్బాల్ అకాడమీ లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 15 బాల,బాలికల పోటీలలో రాష్ట్రంలోని 13 జిల్లాలు పాల్గొనగా బాలికల విభాగంలో మెదక్ జిల్లా బాలికల టీం రెండవ స్థానం కైవసం చేసుకుని వెండి పతకం సాధించగా, బాలుర విభాగంలో 3 స్థానం సాధించి కాంస్య పథకం కైవసం చేసుకొన్నారు. బాలికల విభాగం నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనవారు హరిణి సింగ్, కీర్తన, నందిని, అర్చన, వర్షశ్రీ, లావణ్య, రక్షిత ఎంపికవ్వగా బాలుర విభాగం నుండి విష్ణు, కెవిన్, రఘునందన్, వేణుగోపాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికల జాతీయ స్థాయి పోటీలు ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లోని కళింగ యూనివర్సిటీలో ఉండగా బాలుర పోటీలు 19 నుండి 21 వరకు కళింగ యూనివర్సిటీలోనే జరుగుతాయని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రగ్బీ కోచ్ లు నవీన్,మహేష్ పాల్గొన్నారు.

## భద్రాచల శ్రీరాములోరి ఆలయంలో కూడార్ై ఉత్సవం



**భద్రాచలం. జనవరి 11. ( మన వార్త ప్రతినిధి).** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాస 27వ రోజున కూడార్ై ఉత్సవం అపార వైభవంగా జరిగింది. ఈ శ్రీవైష్ణవ సంప్రదాయ ప్రత్యేక కార్యక్రమాన్ని, ఆండాళ్ గోదాదేవి తిరుప్పావై 27వ పాశురం "కూడార్రై వెల్లే పొంగ్ గోవిందా" ఆధారంగా గోదాదేవికి నవకలశ స్థాపన, అభిషేకం చేసి కూడార్రై ప్రసాదం నైవేద్యంగా సమర్పించారు. భక్తులు భారీ శ్రద్ధగా పాల్గొని దర్శనం పొందారు. ఆదివారం మరియు పాఠశాలలు సెలవులు కారణంగా భద్రాద్రి రామయ్య దర్శనం కోసం భక్తులు పోటెత్తారు.

## మచ్చ బొల్లారంలో సంక్రాంతి సంబరాలకు రంగులద్దిన ముగ్గుల పోటీ

**-సంప్రదాయ సంస్కృతికి అద్దం పట్టిన మహిళల కళా ప్రతిభ...**
**-విజేతలకు నగదు చెక్కులు అందజేసిన సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నర్ల సురేష్...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 11మన వార్త :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా జరిగింది. తరతరాలుగా కొనసాగుతున్న మన సంప్రదాయ సంస్కృతి, కళలను పరిరక్షించడంతో పాటు మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక మహిళల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.నిసంక్రాంతి పండుగకు ముందురోజు నుంచే మచ్చ బొల్లారం ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. తెల్లవారుజామున నుంచే మహిళలు రంగులు, పిండితో ఇంటి ముంగిట అందమైన ముగ్గులు వేసుకుంటూ సందడి చేశారు. వీధులు, కాలనీలు అన్నీ రంగురంగుల ముగ్గులతో కళకళలాడాయి.నిసంప్రదాయాలకు జీవం పోసిన ముగ్గులునిఇంటి ముంగిట వేసే ముగ్గులు మన భారతీయ సంస్కృతిలో ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయి. అలాంటి సంప్రదాయానికి జీవం పోసేలా మహిళలు వేసిన ముగ్గులు ఈ పోటీలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పుష్ప నమూనాలు, పక్షుల ఆకృతులు, దేవతా రూపాలు, గ్రామీణ జీవన చిత్రాలు, ప్రకృతి సౌందర్యాన్ని ప్రతిబింబించే ముగ్గులు చూసిన ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేశాయి.నికొంతమంది మహిళలు సంప్రదాయ శైలిలో ముగ్గులు వేస్తే, మరికొందరు ఆధునిక ఆలోచనలను మేళవించి కొత్త రకమైన నమూనాలతో ఆకట్టుకున్నారు. ప్రతి ముగ్గు వెనుక ఉన్న శ్రమ, కళాత్మకత, ఆలోచన ప్రజల ప్రశంసలు అందుకుంది.నిమహిళల ఉత్సాహభరిత పాల్గొనడంనిస్థానిక కాలనీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఈ పోటీలో పాల్గొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు అందరూ ఉత్సాహంగా పోటీలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. కొందరు మహిళలు కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి వచ్చి ముగ్గులు వేయడం పండుగ ఆనందాన్ని మరింత పెంచింది.నిముగ్గుల పోటీ జరుగుతున్న ప్రాంతమంతా మహిళల నవ్వులు, పిల్లల కేరింతలు, సందడి మాటలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ పోటీ మహిళలకు ఒక వేదికగా మారడంతో పాటు సామూహిక ఆనందానికి చిహ్నంగా నిలిచింది.నిడాక్టర్ నర్ల సురేష్ హాజరునిముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలను ప్రోత్సహించేందుకు సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ నర్ల సురేష్ స్వయంగా కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రతి ముగ్గును పరిశీలిస్తూ మహిళల కళా ప్రతిభను అభినందించారు.నిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ని"సంక్రాంతి పండుగ మన సంస్కృతికి ప్రతీక. ఇంటి ముంగిట వేసే ముగ్గులు మన సంప్రదాయాలకు ప్రాణం పోస్తాయి. మహిళల్లో అపారమైన సృజనాత్మక శక్తి దాగి ఉంది. దాన్ని వెలికితీయడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం. మహిళలు సామూహికంగా, ఆనందంగా పాల్గొంటే సమాజంలో సానుకూల మార్పు తప్పకుండా వస్తుంది" అని అన్నారు.నివిజేతలకు నగదు చెక్కుల అందజేతనిముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు డాక్టర్ నర్ల సురేష్ నగదు చెక్కులు అందజేసి అభినందించారు.నిమొదటి బహుమతిగా శరణ్యకు రూ.5,000 నగదు చెక్కును అందజేశారు.నిరెండో బహుమతిగా అడవికొలను రాజ్యలక్ష్మికి రూ.3,001 నగదు చెక్కును అందజేశారు.నిమూడో బహుమతిగా నిహారిక, ప్రవళికలకు రూ.2,001 నగదు చెక్కును అందజేశారు.నివిజేతలతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళను ప్రత్యేకంగా అభినందించి, వారి కళా ప్రతిభను ప్రశంసించారు.నిమహిళా సాధికారతకు దోహదంనిఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని డాక్టర్ నర్ల సురేష్ తెలిపారు. మహిళలు తమ ప్రతిభను సమాజం ముందు ప్రదర్శించేందుకు ఇవి మంచి అవకాశమని, భవిష్యత్తులో కూడా సంప్రదాయాలు, కళలు, మహిళా సాధికారతకు తోడ్పడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.నిప్రముఖులు, నాయకుల పాల్గొనడంనిఈ కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్, మధుసూదన్ రెడ్డి, దప్పు రాజు, విజయ్ శంకర్ రెడ్డి, సులోచన, శ్రీనివాస్, సరిత, రమేష్, వర్ష, సత్తన్న, వంశీ, మొహమ్మద్ జావిద్, మహేష్ చెలిమెల, శారద, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.నిఅధిక సంఖ్యలో టీఆర్ఎస్ నాయకులు, సురేష్ సేవా సమితి సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు, కాలనీ వాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిపండుగ శోభతో కళకళలాడిన మచ్చ బొల్లారంనిముగ్గుల పోటీ సందర్భంగా ఏర్పడిన పండుగ వాతావరణం మచ్చ బొల్లారం ప్రాంతాన్ని కళకళలాడించింది. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీ మహిళలకు ఒక మంచి వేదికగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.నిసంప్రదాయాలు, సంస్కృతి, సామాజిక ఐక్యతను చాటిచెప్పేలా జరిగిన ఈ కార్యక్రమం అందరి మనసులను ఆకట్టుకుని, సంక్రాంతి పండుగకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.












## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం..



**ఇల్లందకుంట,జనవరి 11, (మనవార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామం లో ఇటీవల రామ్ ఎల్లమ్మ మృతి చెందగా ఎల్లమ్మ కుటుంబాన్ని పాతర్లపల్లి సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి పరామర్శించి రూ ,5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్లూరి కుమార్,వార్డ్ మెంబర్లు కోడం నవీన్,చల్లూరి మొగిలి, మొలుగు శ్రీనివాస్, కోడం వాసు, ఎర్రం శ్రీరామ్, కోడం రాజేశ్వర్, రామ్ తిరుపతి,రామ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో ఘనంగా కూడార్తై ఉత్సవాలు



**ఇల్లందకుంట, జనవరి 11, (మనవార్త ప్రతినిధి ):** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం కూడార్తై ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వంశీధర్ చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి ఇత్తడి, వెండి గంగాళంలో పాయసాన్ని గోదా రంగనాథ స్వామికి నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రామారావు, ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జిల్లాలను కుదించడం అవాస్తవం



**-మంత్రి కోమటిరెడ్డిపై వస్తున్న కథనాలు నిరాధారం...**
**-ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు శ్రేయస్కరం కాదు...**
**- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి....**

**గజ్వేల్ జనవరి 11 మన వార్త ప్రతినిధి** రాష్ట్రంలో జిల్లాలను కుదించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కొంతమంది రాజకీయ ప్రయోజనాలు ఆశించి ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం గతంలో కొత్త జిల్లాలు ఏర్పాటు కాగా, అవి యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. అంతేకాకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై వస్తున్న నిరాధార వార్తలు తగదని స్పష్టం చేస్తూ గత నాలుగు దశాబ్దాల కాలంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారు ముందుకు సాగినట్లు గుర్తు చేశారు. అయితే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కొన్ని సంఘటనలు అపాదిస్తూ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయంగా దెబ్బతీసే చర్యలు ఎవరు ప్రోత్సహించినా మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా వృక్షమని అన్నారు. గత రెండేళ్ల కాలంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని కొంతమంది తమకు నచ్చని వారిపై దుష్ప్రచారం చేస్తూ అడ్డగోలు వ్యవహారం నడిపిస్తుండగా, వారి తీరుకు కాలమే బుద్ధి చెబుతుందని వివరించారు.

## పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బిల్లులు వెంటనే చెల్లించండి...



**చిన్న శంకరంపేట జనవరి 11 ( మన వార్త ప్రతినిధి)** ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలయ్య డిమాండ్ చేశారు నిత్యవసర ధరలకు అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు అందించాల్సిన డిఏలు పెండింగ్లో ఉన్నాయని, కనీసశీ ఆరోగ్య భద్రత కల్పించడంలో కూడా ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని అన్నారు ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆరోగ్య కార్డు పనిచేయకపోగా రీయంబర్స్మెంట్ డబ్బులు విడుదల కూడా సక్రమంగా కావడం లేదన్నారు. ఇప్పటివరకు బకాయి పడ్డ ఐదు డిఏలు, పిఆర్సి, ఈహెచ్ఎస్, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



**గజ్వేల్ జనవరి 11 మన వార్త ప్రతినిధి** ధనుర్మాసంలో దైవారాధన శ్రేష్టమని శేషం శ్రీనివాసచార్యులు అన్నారు, సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, గౌరవ సలహాదారులు శేషం శ్రీనివాస చార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు కైలాస లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ,ధనుర్మాసంలో దైవారాధన శ్రేష్టమని,ధనుర్మాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి రోజు స్వామివారి పల్లకి సేవ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతుంది అని అన్నారు, ధనుర్మాస ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ధన్యవాదాలు తెలుపుతూ అందరికి స్వామివారి కరుణాకటాక్షాలు ఉంటాయని, అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## 13న కరీంనగర్ కు వెలిచాల రాజేందర్ రావు రాక..

**-అల్లునూరు చౌరస్తా నుంచి భారీ ర్యాలీ ఘన స్వాగత కార్యక్రమం...**

**కరీంనగర్,జనవరి11( మన వార్త ప్రతినిధి):**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా ఈ నెల 13వ తేదీన మంగళవారం కరీంనగర్ రానున్నారు. అలుగునూరు చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు ముఖ్యులు, అభిమానులు వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం పలుకనున్నారు. అనంతరం వారితో కలిసి భారీ ర్యాలీ మధ్య వెలిచాల రాజేందర్ రావు గీత భవన్ చౌరస్తా వద్దకు చేరుకుంటారు. అక్కడ జరిగే సంబురాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:00గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు వివిధ నామినేటెడ్ హోదాల్లోని నాయకులు ముఖ్య నేతలు. బ్లాకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు.. అనుబంధాల సంఘాలు అనుబంధ విభాగాల అధ్యక్షులు.. నాయకులు.. రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు జిల్లా కార్యవర్గ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు..పలువురు నేతలు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు కార్యకర్తలు వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల ప్రజా కార్యాలయం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## లారీ-కారు ఢీ ఇద్దరికి స్వల్ప గాయాలు



**శంకరపట్నం:జనవరి11(మన వార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కొత్తగట్టు వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది.హన్మకొండలోని నయీంనగర్ కు చెందిన కుటుంబ సభ్యులు ఆదివారం వేకువజామున వేములవాడకు వెళ్లి దైవదర్శనం ముగించుకొని హన్మకొండకు వెళ్తుండగా తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న కారు హుజురాబాద్ వైపు నుండి కరీంనగర్ వెళ్తున్న లారీ కొత్తగట్టు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చెనిగరపు మాధవి,ఆమె కుమారుడు డ్రైవర్ వరుణ్ కుమార్ లకు స్వల్ప గాయాలవ్వగా మిగతావారు క్షేమంగా బయటపడ్డారు.గాయాలైన వారిని కుటుంబ సభ్యులు హన్మకొండ ఆసుపత్రికి తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకొని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రజాకవి డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కు చోటు..



**జమ్మికుంట/ హుజూరాబాద్,జనవరి11( మన వార్త ప్రతినిధి):** హుజరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు, ప్రజాకవి రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ సామాజిక సేవలు రచనలు వారి ఆధ్యాత్మిక సేవలను ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ పలు సంస్థల వ్యవస్థాపకులు కదరి వెంకటరమణ రావు, సత్యం గౌడ్ సేవలను గుర్తించి,వీరిని ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక చేసి, ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సత్యం గౌడ్ ఆధ్యాత్మిక సేవలు, వారి రచనలు సామాజిక సేవలు, వెలకట్టని విలువలన్నారు.ఇంతటి అపార జ్ఞానం కలిగిన సత్యం గౌడ్ దైవాంశ సంభూతులన్నారు. ఇంతటి ఆధ్యాత్మికంగా మనం ఏర్పరచుకున్న విలువలపై అనార్కళంగా మాట్లాడే శక్తి కలిగిన సత్యం గౌడ్ సమాజానికి ఎంతో ఉపయోగపడటం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు గురువులు కవులు రచయితలు డాన్స్ మాస్టర్లు, టీవీ సీరియల్ ఆర్టిస్టులు, నటులు నృత్య కళాకారులు వారి యొక్క పేరెంట్సుదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీలు



**–విజేతలకు బహుమతుల అందజేత....**

**వర్గల్ మండల్ 11 మన వార్త ప్రతినిధి** వర్గల్ మండల పరిధిలోని శేరిపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్నియత్ర పావని మోహన్ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ సంక్రాంతి ప్రకృతి పండుగ కాగా, మహిళలు రంగురంగుల రంగవల్లులతో సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిశీపచేసినట్లు స్పష్టం చేశారు. ఇలాంటి పోటీలు గ్రామీణ సాంప్రదాయాలను మరింతగా వెలుగులోకి తెస్తాయని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ చాటిన మహిళలకు కార్యక్రమ నిర్వాహకులు బహుమతులు అందజేయగా, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలు..



**ఇల్లందకుంట,జనవరి11( మన వార్త ప్రతినిధి):**వడ్డే ఓబన్న సేవలు చిరస్మరణీయమని వడ్డెర సంఘం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య అన్నారు. ఇల్లందకుంట చౌరస్తాలో నివడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వడ్డే ఓబన్న వీరోచిత పాత్రను పోషించారని, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని 10 వేలమందితో ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి వ్యతిరేఖంగా వడ్డే ఓబన్న కీలకపాత్రవహించారని పేర్కొన్నారు.ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పు దుర్గయ్య, మండల అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని మల్లేష్, సభ్యులు ముద్దం కుమార్, ముద్దం అనిల్,ధారం మహేష్, పెరుమాండ్ల రాజయ్య వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా ప్రతిఒక్కరి బాధ్యత..



**–హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు...**

**జమ్మికుంట/హుజూరాబాద్,11( మన వార్త ప్రతినిధి):**జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,నిరోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాలను మరియు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునినిహుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు.ఆదివారం వాహనదారులకు అవగాహన కల్పించారు.నివాహనాల్లో పరిమితికి మించి వోవర్ లోడ్ లేదా ప్రయాణికులను రవాణా చేయడం భారతీయ రహదారి భద్రతా నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరం అని, అధిక బరువు వల్ల వాహనం బ్రేకులు సరిగ్గా పడవు, దీనివల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు.పరిమితికి మించిన బరువు వల్ల టైర్లు పేలిపోయే అవకాశం ఉంది.ఓవర్లోడ్ వాహనాల వల్ల రోడ్లు త్వరగా పాడైపోతాయి. నిబంధనలు అతిక్రమిస్తే డ్రైవింగ్ లైసెన్స్ను మూడు నెలల పాటు రద్దు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ లో సూచించిన 'గ్రాస్ వెహికల్ వెయిట్ ను ఎప్పుడూ మించకూడదు.ప్రయాణికుల వాహనాల్లో సీటింగ్ సామర్థ్యం మేరకు మాత్రమే ప్రయాణించాలి.ఓవర్లోడ్ ఉన్న వాహనాలను గుర్తించినప్పుడు, అదనపు లోడ్ను డ్రైవర్, యజమాని స్వంత ఖర్చుతో అక్కడే అన్లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ , పాల్గొన్నారు.

## ముష్టికుంట మసీదు శాంతికి కేంద్రంగా నిలవాలి



**–గురువులు హాజరత్ మౌలానా రిజ్వా నుద్దిన్ సాహెబ్...**

**మధిర,జనవరి 11(మన వార్త):** మధిర నియోజకవర్గం, బోనకల్లు మండలం, ముష్టికుంట గ్రామంలో మసీదు అందరికీ ఆశ్రయం కల్పించే శాంతి కేంద్రంగా, ఐక్యమత్యానికి వేదిక అవ్వాలన్నారు మహారాష్ట్రకు చెందిన గురువులు హాజరత్ మౌలానా రిజ్వా నుద్దిన్ సాహెబ్.ఆదివారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామంలో తెలంగాణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మసీదును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముష్టికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు కేవలం ఇటుకలు,రాళ్ళతో నిర్మించిన నిర్మాణం కాదు,ఇది మన హృదయాలను దేవునికి దగ్గర చేసి,మనలో శాంతిని నింపే పవిత్ర స్థలం అని చెప్పారు.ఈ మసీదు నుండి వెలువడే వెలుగు,చీకటిని తొలగించి,సత్యం వైపు నడిపించాలి అని ఇక్కడ అందరూ దేవుని ముందు సమానమే అని వివరించారు.ఈ వేదిక ద్వారా మనందరం మరింత దైవభక్తితో,ఐక్యతతో జీవించాలని సూచించారు.మహమ్మద్ ప్రవక్త బోధనలు,సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకని అనుకూలంగా నడుచుకోవాలని తదితర అంశాల్ని ఆయన వివరించారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన గురువులు తెలుగు ప్రసంగికులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్,ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్, సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా మజీద్ కమిటీ సభ్యులు షరీఫ్,మండల కమిటీ సభ్యులు షాజహాన్, రఫీ, డాక్టర్ హసన్, ముస్తఫా,లాల్ మహమ్మద్, ముస్లిం ఐక్య సంఘం బోనకల్లు మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన రాయవరం యువకులు



**కుకునూరు పల్లి మండల్ 11 మన వార్త ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ కుకునూరు పల్లి పల్లి మండల శాఖ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో రాయవరం గ్రామం నుంచి యువత పెద్ద ఎత్తున మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరీ శంకర్ ముది రాజ్ మరియు మండల కోశాధికారి మలిపెద్ది రమేష్, మండల కార్యదర్శి రాగం రమేష్ యాదవ్, రాయవరం గ్రామం సీనియర్ నాయకుడు ఆత్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కలకొండ గ్రామంలో ఏ వార్డులో ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తా జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి. జనవరి 11 మన వార్త ప్రతినిధి** ఎలాంటి పదవులు లేకున్నా జనని ఫౌండేషన్ తరపున ప్రజాసేవ చేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్నినికలకొండ గ్రామంలో నీటి సౌకర్యానికి బోరు మోటర్ పనిచేయకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్న ఒకటో వార్డ్ కాలనీవాసులు. ఈ విషయాన్ని ఒకటో వార్డ్ మెంబర్ రాంజీ నాయక్ దృష్టికి తీసుకెళ్లిన కాలనీవాసులు రాంజీ నాయక్ జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య కి ఒకటవ వార్డ్ లో బోరు మోటర్ పనిచేయడం లేదని కాలనీవాసులు మంచినీటి సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పడంతో వెంటనే స్పందించిన జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ బోర్ మోటర్ బాగు చేయించడం జరిగింది.సందర్భంగా జనని ఫౌండేషన్ చైర్మన్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామంలో ఏ వార్డులో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని అన్నివేళలా అందుబాటులో ఉంటూ అట్టి సమస్యనువెంటనేపరిష్కరించడానికి కృషి చేస్తానని చింతపల్లి వెంకటయ్య గౌడ్ అన్నారు.ఒకటవ వార్డు కాలనీవాసులు జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డు మెంబర్ రాంజీ నాయక్. రెండవ వార్డ్ మెంబర్ రత్లావత్ సరోజ లక్ష్మణ్ నాయక్. ఎనిమిదో వార్డ్ మెంబర్ ఆలేటి సునీత నారయ్య. చింతపల్లి మల్లేష్ గౌడ్. నాయిని ఎల్లయ్య. సముద్రాలు వెంకటయ్య. నాగిళ్ల నరేందర్. సింగం రాము. గిన్న గిరి. అంబోజు కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ రియల్ ఎస్టేట్స్ లో ముగ్గుల పోటీలు



**జమ్మికుంట, జనవరి 11( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీణవంక రోడ్డు హెచ్ పి పెట్రోల్ పంపు పక్కన ఆబాది జమ్మికుంట లో ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ రియల్ ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన అభించింది.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. మొదటి బహుమతి ఎం అఖిల రూ,5000, రెండవ బహుమతి స్నేహలత, రూ,3000. మూడవ బహుమతి కే స్వప్న రూ 2000 అందజేశారు.పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతి అందజేశారు.

## గాగిల్లాపూర్ గ్రామంలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు




**బెజ్జంకి, జనవరి 11( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ ఎర్రల జానకి రాజు,ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలుగు సాంప్రదాయాలు హైందవ ధర్మం మర్చిపోవద్దని సనాతన ధర్మాన్ని మనమందరం కాపాడాలని, మన సాంప్రదాయ పండుగల వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయ వంతం చేశారు. ఈ యొక్క ముగ్గుల పోటీలలో గెలుపొందిన స్వంత ఖర్చు లతో ఉప సర్పంచ్ చింతలపల్లి పద్మ మొదటి,ద్వీతీయ, తృతీయ తొ కన్సులేషాన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డ్ సభ్యులు తడకపల్లి పవన్, చేత వేణి మహేష్, కల్లపల్లి లక్ష్మి, న్యాలం శారద, బొమ్మరిని వాసవి, గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి శంకర్, మాజీ సర్పంచ్ పులి శ్రీనివాస్, మాచం శ్రీనివాస్, పూజారికాసం వెంకటేశం, గ్రామ సమైక్య అధ్యక్షురాలు ముత్యం శోభ, సిఏ మంజుల, కళ్ళపల్లి రమ,గర్రెపల్లి అంజయ్య,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరదరాజస్వామి ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన

**–వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు...**

**–స్వామివారిని దర్శించుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 11, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపురం గ్రామంలో శ్రీ వరదరాజ




స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ఆదివారం లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,కి ఆలయ కమిటీ అధ్యక్షులు బాలకృష్ణ ,గ్రామ సర్పంచ్ కిష్టయ్య, గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వరదరాజస్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని గత ప్రభుత్వం వరదరాజస్వామి ఆలయానికి నిధులు మంజూరు చేసి విడుదల చేయకపోవడం వల్ల ఆలయ నిర్మాణం జాప్యమైందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల దాదాపు మూడు కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని రాబోయే కాలంలో ఈ గ్రామానికి మరిన్ని నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తండా కనకయ్య గౌడ్,జగదేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ కు ఎన్నారై ఘన సన్మానం



**మల్యాల, జనవరి 11(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం తక్కళ్లపెల్లి గ్రామ సర్పంచ్ చీకట్ల లత –ఆంజనేయులును ఎన్నారై గడ్డం రమేష్ చంటి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామస్తుల సమక్షంలో సర్పంచ్ లత – ఆంజనేయులును శాలువతో సత్కరించారు. ఈ సందర్బంగా ఎన్నారై రమేష్ చంటి మాట్లాడుతూ, భవిష్యత్తు లో లత – ఆంజనేయులు మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. రాబోయే ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించి ప్రజలలో మంచి పేరును సంపాదించు కోవాలని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సామజిక సేవకులు, నీలం శ్రీను, వంకాయల కార్తీక్ పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట



**వేములవాడ జనవరి 11 (మన వార్త)** ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు 07 లక్షల 95 వేల,వేములవాడ రూరల్ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పంపిణీ చేశారు. నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు..నిపేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..

# రైతాంగం సుభిక్షంగా ఉండాలి



**–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**

**వేములవాడ జనవరి 11 (మన వార్త)** రైతాంగం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి రైతు సంఘం ఆధ్వర్యంలో కాటిరేవుల కార్యక్రమం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..నిరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..నివారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కాట్రేవుల పండుగ నిర్వహించడం ఆనవాయితీగ వస్తుందని అన్నారు..వ్యవసాయంలో రైతులకు చేదోడు వాదోడుగా నిలిచే ఎడ్లను చక్కగా అలంకరించి వాటికి ఎలాంటి ఇబ్బందులు అనారోగ్య సమస్యలు రాకుండా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు..నిమహాలక్ష్మి రైతు మిత్ర సంఘం వారు ఎడ్ల ప్రతిరూపాలను తయారు చేసి వాటిని కొలవడం జరుగుతుందని తెలిపారు..రైతులు వ్యవసాయం చేసుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు..

# రాష్ట్రంలో జిల్లాలను కుదించడం అవాస్తవం



**గజ్వేల్,జనవరి 11 (మన వార్త ప్రతినిధి )** రాష్ట్రంలో జిల్లాలను కుదించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎంత మాత్రం వాస్తవం లేదని ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెతిరెడ్డి వెంకట్రాంరెడ్డి ని ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కొంతమంది రాజకీయ ప్రయోజనాలు ఆశించి ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం గతంలో కొత్త జిల్లాలు ఏర్పాటు కాగా, అవి యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. అంతేకాకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై వస్తున్న నిరాధార వార్తలు తగదని స్పష్టం చేస్తూ గత నాలుగు దశాబ్దాల కాలంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారు ముందుకు సాగినట్లు గుర్తు చేశారు. అయితే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కొన్ని సంఘటనలు అపాదిస్తూ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయంగా దెబ్బతీసే చర్యలు ఎవరు ప్రోత్సహించినా మంచి పద్ధతి కాదని ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెతిరెడ్డి వెంకట్రాంరెడ్డి హెచ్చరించారు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా వృక్షమని అన్నారు. గత రెండేళ్ల కాలంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని కొంతమంది తమకు నచ్చని వారిపై దుష్ప్రచారం చేస్తూ అడ్డగోలు వ్యవహారం నడిపిస్తుండగా, వారి తీరుకు కాలమే బుద్ధి చెబుతుందని వివరించారు ఇలాగే కొనసాగితే తగిన చర్యలు వారిపై తీసుకోక తప్పదని హెచ్చరించారు.

# ప్రతి ఆదివారం గోదావరమ్మకు హారతి: కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ.ఏ.ఎస్.

**భద్రాచలం, జనవరి 11. ( మన వార్త ప్రతినిధి ).** పంచభూతాల్లో ముఖ్యమైనది గోదావరి మాత అని, ప్రతి మనిషికి నీరు చాలా అవసరమని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలో గోదావరి కరకట్టల పక్కన సాంప్రదాయం ఉట్టిపడేలా గోదావరి హారతి నిర్వహించడం వలన గోదావరి నది ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, నది సంరక్షణలో ప్రజల భాగస్వామ్యాన్ని చేసి, భక్తి భావం పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.



ఆదివారం భద్రాచలంలోని గోదావరి కరకట్టల దగ్గర 'ది రివర్ ఫెస్టివల్'లో భాగంగా ఏర్పాటు చేసిన నదీ హారతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, పూజా కార్యక్రమాలను తిలకించిన అనంతరం నది హారతి జ్యోతిని వెలిగించి, అర్చకుల దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తుల్లో భక్తి భావం, స్థానిక సాంప్రదాయాల పరిరక్షణ దృష్ట్యా ఆధ్యాత్మికత పెంపొందించి, నదీ సంరక్షణలో భాగస్వామ్యం చేయడానికి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకోవడానికి వేరే రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున, ప్రతి ఆదివారం గోదావరి అమ్మ నది హారతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత నెల 27వ తేదీన ప్రారంభించిన ఈ కార్యక్రమానికి దేవస్థానం అర్చక స్వాములు, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో దిగ్విజయంగా కొనసాగుతోందని, భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించాలని కలెక్టర్ కోరారు. అనంతరం, నది హారతి కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడానికి అర్చక స్వాములకు వెయ్యి రూపాయలు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, సిఎస్ఆర్ సమ్మిట్ డైరెక్టర్ సుమంత్, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**–బెజ్జంకిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన...**
**–ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ...**

**బెజ్జంకి, జనవరి 11(మన వార్త ప్రతినిధి )** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో 48వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్ తో కలిసి ప్రారంభించారు.




అనంతరం వారు మాట్లాడుతూ ఫ్రీడమ్ స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిద్ధిపేట ఏసిపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ప్రమాదంగా ఉండాలని, యువకులు క్రీడలపై, చదువుపై అవగాహన పెంచుకోవాలని, ప్రభుత్వ నిషేధించిన గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డా.కవ్వంపల్లి అనురాధ, సిద్ధిపేట ఏసిపి రవీందర్ రెడ్డి, రూరల్ సిఐ శ్రీను,బెజ్జంకి ఎస్సై సౌజన్య , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ బెజ్జంకి మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి , టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్




**వేములవాడ జనవరి 11 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదా దేవి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం రోజున రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..నిఅనంతరం పలువురికి చీరలు పంపిణీ చేశారుడ

# బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వకు బీసీ సాధికారిత సంఘం సన్మానం...



**వేములవాడ జనవరి 11 (మన వార్త)** వేములవాడలో మున్నూరు కాపు పటేల్స్ నిర్వహించిన మూడు రోజుల క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా విచ్చేసిన మిణుగురి గంగవ్వ గ్రామము లంబాడిపల్లి, మల్యాల మండలంకు చెందిన యూ ట్యూబ్ ఆర్టిస్ట్, బిగ్ బాస్ షోలో పాల్గొన్న ఆర్టిస్ట్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా వేములవాడ బీసీ సాధికారిత సంఘం కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాలు, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి, జిల్లా బీసీ నేతలు చింతలకొటీ రామస్వామి గౌడ్ , కత్రోజు ప్రభాకర్, కోరుధాల తిరుపతి, తూం రాజు, జంపయ్యలు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి నుంచిబహుమతి స్వీకరించనున్న వర్గల్ నవోదయ విద్యార్థిని విద్యార్థినిలు



**సిద్దిపేట జిల్లా, జనవరి 11, మన వార్త ప్రతినిధి** జవహర్ నవోదయ విద్యాలయ, వర్గల్ ,సిద్దిపేట్ జిల్లా లోని ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు ఈనెల 15వ తేదీన పార్లమెంట్ హౌస్ ,న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో అర్జున్ రామ్, మేఘవల్,కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి, భారత ప్రభుత్వం చేతుల మీదుగా బహుమతులను అందుకోనున్నారని విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్, తెలియజేశారు. నిగత సంవత్సరము 2025 ఫిబ్రవరి నెలలో జవహర్ నవోదయ విద్యాలయ, నాగపూర్ జిల్లా ,మహారాష్ట్రలో జరిగిన 26వ జాతీయ యువ పార్లమెంట్ పోటీలో పాల్గొన్న సందర్భంగా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకుగాను ఈ 8 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయడమైందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి .నిపి.వైష్ణవి స్పీకర్, మాస్టర్నిఅభినవ్ ప్రతిపక్ష నేత, నికుమారి కే వైశాలి ఆర్థిక శాఖ మంత్రి , మాస్టర్ బెన్హర్పాల్ వ్యవసాయ శాఖ మంత్రి , మాస్టర్ రామ్ చరణ్ పర్యావరణ శాఖ మంత్రి, పి మణి, ప్రతిపక్ష సభ్యురాలు, మాస్టర్ ఆదినాథ్ ప్రధానమంత్రి టి నక్షత్ర,ప్రతిపక్ష సభ్యురాలు. ఆ పోటీలో,నిన్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన కృపాల్, తుమానే మహారాష్ట్ర విధానమండలి సభ్యులు, సంగీత సహాయ సంచాలకులు నవోదయ విద్యాలయ సమితి పూణే ప్రాంతీయ కార్యాలయం,ఏ బి ఆచార్య ,డిప్యూటీ సెక్రటరీ ,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం వాళ్ల ప్రతిభను అత్యుత్తమ ప్రదర్శనను అభినందించారు. నిబహుమతులను గైకొనడానికి ఈనెల 13వ తేదీ న్యూ ఢిల్లీకి దాసి రాజేందర్ ప్రిన్సిపల్ , జి ఎస్ ఆర్ భాస్కర్, సాంఘిక శాస్త్ర అధ్యాపకుడు సుసాన్ జాన్, ఆంగ్ల అధ్యాపకురాలు ఎస్కార్ట్ టీచర్స్ నేతృత్వంలో బయలుదేరుతున్నారని, ఈ సందర్భంగా తెలియ చేయడమైనది. తమ అత్యుత్తమ ప్రదర్శనతో బహుమతులను స్వీకరించనున్న విద్యార్థిని విద్యార్థులను మెదక్ పార్లమెంట్ మాధవనేని రఘునందన్ రావు, ఈ సందర్భంగా మనసారా అభినందించారు. ప్రాంతీయ స్థాయి పోటీలో పాల్గొన్నప్పుడే వాళ్ల ప్రతిభను తాను గుర్తించానని తప్పకుండా జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వగలరని ఆనాడే తాను విశ్వసించానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులు ,నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ దాసి రాజేందర్ ,విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ మోహన్ రాథోడ్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో పరిణితి చెందిన గొప్ప రాజకీయవేత్తలు గా రూపాంతరం చెంది, విక్సిట్ భారత్, 2047 లక్ష్యసాధనలో భాగం కావాలని సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# ఘనంగా ఆర్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**–ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్...**
**–విజేతలకు జ్ఞాపికలతో, నగదు పురస్కారం అందించిన తుంగతుర్తి రవి...**



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 11, మనవార్త.** గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్లలో ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, బుక్య సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు విశేషంగా ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ 2 రోజులు ముందుగానే వచ్చిందా! అనే అంతలా గొబ్బెమ్మలతో నిండిన రంగవల్లులు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తుంగతుర్తి రవి చలివేంద్రాల ఏర్పాటు, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల వంటి సేవా కార్యక్రమాలతో పాటు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ముగ్గుల పోటీలలో సుమారు 300 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా ముగ్గులు వేసిన వారికి యామిని ప్రథమ బహుమతి 12000 విష్ణుపురి కాలనీ, మౌనిక ద్వితీయ బహుమతి 6000, సబిత తృతీయ బహుమతి 3000, జ్ఞాపికలతో పాటు నగదు బహుమతిని కూడా అందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యక్రమం విజయవంతం కావడంలో కృషిచేసిన పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జంగాచారి, సురేందర్ రెడ్డి, బండి శ్రీరాములు, రమేష్, నగేష్, చంద్రిక పవన్ గౌడ్, మజర్, కాటపాక కుమార్, సునీల్, సవిత,రవళి,సాయి,ఉమేష్, వెంకటేశ్ గౌడ్, శరత్ గౌడ్, మహిళా నాయకులు అరుణ,అంజమ్మ, వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీల ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలోరక్త దానం చేసి మానవత్వాన్ని ఏ ఆర్,కానిస్టేబుల్ సుధీర్



**సిద్దిపేట జిల్లా, జనవరి 11, మన వార్త ప్రతినిధి** సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో సిద్దిపేటకు చెందిన వాళ్ల కి,ఏ పాజిటివ్ రక్తం తక్కువగా ఉందని పోలీస్ మిత్రుల ద్వారా సమాచారం తెలియగానే వెంటనే ఏ ఆర్,కానిస్టేబుల్ సుధీర్ సమయానికి వచ్చి సిద్దిపేటలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కి కృతజ్ఞతలు తెలిపారు.


## డాడీస్ రోడ్ క్యూఆర్ స్టిక్కర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**–డిస్ట్రిబ్యూటర్లు సుధీర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి లను అభినందించిన ఎమ్మెల్యే...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 11, మనవార్త.** జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ ను ప్రారంబించారు. అనంతరం డాడీస్ రోడ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ ఆర్.రాజలింగం మాట్లాడుతూ వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల పది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు.అనుకోని ప్రమాదాల భారీ నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ స్టిక్కర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతీ వాహనదారునికి డాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. జనగామ నియోజకవర్గం డిస్ట్రిబ్యూటర్లు సుధీర్ రెడ్డి, రాజేందర్ రెడ్డిలకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందనలు తెలిపారు. అనంతరం తమ వాహనానికి మొదటి డాడీస్ రోడ్ స్టిక్కర్ ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కొనుగోలు చేశారు. జనగామ నియోజకవర్గం ప్రజలందరూ వాహనాలు కలిగిన ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా డాడీస్ రోడ్ క్యూ అర్ స్టిక్కర్ ను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.




## కన్నుల పండుగగా కుడార్తె ..



**జమ్మికుంట, జనవరి 11( మన వార్త (ప్రతినిధి):**పట్టణంలోని వెంకటాద్రినగర్ లో కొలువైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కుడార్తె గంగాళ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది.స్వామివారి ఎదుట గంగాళాలలో తీపి పదార్థాన్ని నైవేద్యంగా సమర్పించారు.ఆలయ అర్చకులు వేణుగోపాల ఆహార్యులు,హరికృష్ణ ఆచార్యుల వేద మంత్రోచరణ తో ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకను తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ముక్క జితేంద్ర గుప్తా,సభ్యులు,ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

## యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**వేములవాడ జనవరి 11 (మన వార్త)** వేములవాడ పట్టణంలో చలి తీవ్రతకు తట్టుకోలేక దేవాలయం సమీపంలో వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం కు ఫౌండేషన్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు మరియు ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం యువకులను అభినందించారు.అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ చలి తీవ్రత అధికం గా వుంది అని అన్ని సౌకర్యాలు వున్న మనమే చలి కి తట్టుకోలేక పోతున్నాం రాత్రి వేళలో పట్టణం లో తిరుగుతూ ఎవరికైతే దుప్పటి లేదో వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది అని,రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి దుప్పట్లు లేనట్టు అయితే దుప్పట్లు దానం చేసి మానవత్వం చాటుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మధు మహేష్,యువ ఫౌండేషన్ ఉద్యోగులు రాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్,రామ్ కుమార్,మోహన్,రాహుల్,హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ,సిరి చందన,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ముగింపు



**వేములవాడ,జనవరి 11 (మన వార్త)** రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ పటేల్ యూత్ ఫోర్స్ టోర్నమెంట్ హట్టహాసంగా ముగింపు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వర్గీయ వంగవీటి రంగ కుమార్తె అయిన వంగవీటి ఆశాకిరన్ రంగ కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం ,మొన్నూరుకాపు గ్లోబల్ ట్రస్టు చైర్మన్ అమెరికా సంఘాని రజనీకాంత్ ,రుద్ర సంతోష్ కుమార్ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ నాయకులు హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.నికొత్త లక్ష్మణ్ పటేల్ మున్నూరుకాలు రాష్ట్ర జర్నలిస్టు ఘోరం అధ్యక్షులు ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు .ని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య హాజరయ్యి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 35 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ ఫైనల్లో మ్యాచ్లో రామగుండం టీమ్ ప్రథమ బహుమతి,ద్వీ బహుమతి బోయినిపెల్లి టీంలు విజేతలుగా నిలిచిన బహుమతులు అందుకున్నారు.నిఈ కార్యక్రమంలో బొప్ప దేవయ్య మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు,చల్ల హరిచరన్ మున్నూరు కాపు జిల్లా నేత,కూరగాయల కొమురయ్య జిల్లా మున్నూరు కాపు సంఘం నేత,జిల్లా కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శంకర్, పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు,డాక్టర్ బండారి రాజ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పపూల అజయ్ మాజీ కౌన్సిలర్ , మారం కుమార్ మాజీ కౌన్సిలర్,నామాల పోశెట్టి మాజీ కౌన్సిలర్ ,తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సాయి చరణ్,సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్,వేల్పుల శ్రీనివాస్,చిందం కుమార్,అమిటిషెట్టి బమ్ రెడ్డి,ఎర్రం చందన్ కుమార్, గోస్కుల రమేష్,సాగర్ల స్వామి, రాచమల్ల సుగునాకర్,వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## జొమాటోలో రెట్టింపు ధరలు..? ఒక్క పోస్ట్‌తో దేశవ్యాప్తంగా చర్చ..!




హైదరాబాద్ : ఆహార సరఫరా యాప్ జొమాటోలో ధరలు అమాంతం పెరిగిపోయాయంటూ ఓ వినియోగదారురాలి అనుభవం సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. నళిని అనే మహిళ తాను ఎదుర్కొన్న విషయాన్ని బహిరంగంగా పంచుకోవడంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, ఒక చైనీస్ భోజన కేంద్రంలో నేరుగా వెళ్లి కొనుగోలు చేస్తే 320 రూపాయలకే లభించే భోజనం, అదే జొమాటో యాప్‌లో ఆర్డర్ చేయాలంటే ఆఫర్ ఉన్నప్పటికీ 550 రూపాయలు చూపించిందని పేర్కొన్నారు. ఇక ఎలాంటి రాయితీలు లేకపోతే ధర 655 రూపాయల వరకు పెరిగిందని ఆమె వెల్లడించారు.ఈ ధరల తేడా చూసి తాను ఆశ్చర్యపోయానని, ఇలాంటి పరిస్థితి చాలామంది వినియోగదారులకు తెలియకుండానే జరుగుతోందని నళిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క పోస్ట్‌తోనే జొమాటో ధరల విధానం పై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. అనేక మంది వినియోగదారులు కూడా తమకు ఎదురైన ఇలాంటి అనుభవాలను వ్యాఖ్యల రూపంలో పంచుకుంటున్నారు. నేరుగా హోటల్‌కు వెళ్లి కొనుగోలు చేసే ధరకు, యాప్‌లో చూపించే ధరకు భారీ తేడా ఉంటోందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నిఈ వ్యవహారంపై స్పందించిన జొమాటో సంస్థ, ధరలను తాము నిర్ణయించమని, వాటిని పూర్తిగా రెస్టారెంట్లే ఖరారు చేస్తాయని స్పష్టం చేసింది. అయితే వినియోగదారులు మాత్రం ఈ వివరణతో సంతృప్తి చెందడం లేదు. హోటళ్ల నుంచి పెద్ద ఎత్తున కమిషన్ వసూలు చేయడం వల్లే ఆ భారం చివరికి వినియోగదారులపై పడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆహార సరఫరా వ్యవస్థలో ఉన్న ఈ విధానం వల్లే ధరలు రెట్టింపు అవుతున్నాయనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో నిపుణులు వినియోగదారులకు కొన్ని సూచనలు చేస్తున్నారు. యాప్‌లో ఆర్డర్ చేసే ముందు, సాధ్యమైనంతవరకు నేరుగా హోటల్ ధరలతో పోల్చి చూసుకోవడం మంచిదని, ముఖ్యంగా తరచూ ఆర్డర్ చేసే వారు తుది చెల్లింపు ఎంత అవుతుందో గమనించాలని చెబుతున్నారు. ఆకర్షణీయమైన రాయితీల మాటల్లో పడకుండా, వాస్తవ ఖర్చును లెక్కలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. జొమాటోలో వైరల్ అయిన ఈ ఘటనతో అయినా వినియోగదారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఫ్రీలాన్సింగ్‌లో మహిళల హవా..

### గిగ్ వర్క్‌తో కెరియర్ ఊపందుకుందా..!



హైదరాబాద్ : స్వతంత్రంగా పని చేసే అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఫ్రీలాన్సింగ్, గిగ్ వర్క్ వైపు అడుగులు వేస్తున్నారు. ఉద్యోగ జీవితానికి విరామం ఇవ్వకుండానే కుటుంబ బాధ్యతలు, వ్యక్తిగత అవసరాలను సమతుల్యం చేసుకోవాలన్న ఉద్దేశంతో నేటి మహిళలు ఈ కొత్త పని విధానాన్ని ఎంచుకుంటున్నారు. ఇంటి నుంచే పని చేసే వెసులుబాటు ఉండటం, సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవచ్చనే అంశాలు మహిళలను ఈ రంగం వైపు ఆకర్షిస్తున్నాయి.ఇటీవలి సర్వేలు, అధ్యయనాల ప్రకారం గిగ్ వర్క్ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఐదుగురు వృత్తిపరుల్లో ఒకరు మహిళే. ఇది మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా జరుగుతున్న మార్పుకు స్పష్టమైన సంకేతంగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, గ్రాఫిక్ డిజైనింగ్, కంటెంట్ తయారీ వంటి రంగాల్లో మహిళలు పురుషులకంటే మెరుగైన ఆదాయాన్ని కూడా సంపాదిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.ఈ రంగంలో పనిచేస్తున్నవారిలో 35 సంవత్సరాల లోపు యువత వాటా దాదాపు 70 శాతం ఉండటం గమనార్హం. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, కొత్త నైపుణ్యాలను వేగంగా నేర్చుకునే సామర్థ్యం యువతను ఈ రంగం వైపు మళ్లిస్తోంది. మహిళలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ ప్రతిభను దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రదర్శిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మహిళలకు కీలకంగా మారుతున్నాయి. ఆన్‌లైన్ శిక్షణలు, సర్టిఫికేషన్‌ల ద్వారా అవసరమైన నైపుణ్యాలను సంపాదించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులతో పని చేసే అవకాశాలను మహిళలు అందిపుచ్చుకుంటున్నారు.పనివేళల్లో స్వేచ్ఛ, ఇంటి నుంచే పని చేసే సౌలభ్యం, స్వతంత్ర ఆదాయం వంటి అంశాలు ఫ్రీలాన్సింగ్‌కు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే రాబోయే కాలంలో గిగ్ ఎకానమీలో మహిళల పాత్ర మరింత పెరిగే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పైరసీకి అడ్డుకట్ట పడలేదా?..



**హైదరాబాద్** తెలుగు చలనచిత్ర పరిశ్రమను ఎన్నేళ్లుగా వెంటాడుతున్న అతిపెద్ద సమస్యల్లో పైరసీ ఒకటిగా కొనసాగుతోంది. ఇటీవల ఒక ప్రముఖ అంతర్జాల వేదికకు సంబంధించిన కేసులో కీలక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో ఇకపై ఈ సమస్య కొంతైనా తగ్గుతుందన్న ఆశలు కలిగాయి. సినీ వర్గాలు, ప్రేక్షకులు కూడా ఇప్పటికైనా పైరసీకి బ్రేక్ పడుతుందని భావించారు. అయితే తాజా పరిణామాలు చూస్తే ఆ ఆశలు అంత సులభంగా నెరవేరేలా కనిపించడం లేదు.నిభారీ వ్యయంతో తెరకెక్కిన ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన వెంటనే పైరసీ బారిన పడినట్టు సమాచారం వెలుగులోకి వచ్చింది. సినిమా విడుదలై కొన్ని గంటలు గడవకముందే అనధికార కాపీలు బయటకు రావడం నిర్మాతలు, పంపిణీదారుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విదేశాల్లోనే ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.నిఅమెరికాలోని ఒక నగరంలో ఉన్న భోజనశాలలో ఈ సినిమా తెరపై ప్రదర్శించబడుతోందని సామాజిక మాధ్యమాల్లో దృశ్యాలు వైరల్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఇంకా ప్రదర్శన కొనసాగుతున్న సమయంలోనే ఇలా బహిరంగ ప్రదేశాల్లో అక్రమ కంటెంట్ వినియోగంలో ఉండటం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఒక వ్యక్తి ఈ దృశ్యాలను చిత్రీకరించి పంచుకోవడంతో పైరసీ ఎంత లోతుగా విస్తరించిందో మరోసారి బయటపడింది.నిఈ ఘటనతో ఒక్క అంతర్జాల వేదికను మూసివేయడం లేదా ఒక్కరిని అదుపులోకి తీసుకోవడం సరిపోదన్న వాదనకు బలం చేకూరింది. సాంకేతికంగా ఎంతటి భద్రతా చర్యలు తీసుకున్నా పైరసీ ముఠాలు కొత్త మార్గాలు వెతుక్కుంటూనే ఉన్నాయని సినీ పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో కంటెంట్ లీక్ కావడం వల్ల వసూళ్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.నిఈ పైరసీ వార్తలపై ప్రభాస్ అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మాతలు కోట్ల రూపాయలు వెచ్చించి సినిమాలు తెరకెక్కిస్తుంటే ఇలా అక్రమంగా కంటెంట్‌ను పంచుకోవడం వల్ల పరిశ్రమ మొత్తం నష్టపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైరసీని ప్రోత్సహించకుండా న్యాయబద్ధంగా సినిమాలను వీక్షించే బాధ్యత ప్రేక్షకులపై కూడా ఉందని పలువురు గుర్తుచేస్తున్నారు. మొత్తానికి పైరసీ సమస్య ఇప్పటికీ తెలుగు సినిమా పరిశ్రమకు పెద్ద సవాలుగానే నిలుస్తోంది. చట్టపరమైన చర్యలతో పాటు అమలులో మరింత బలమైన వ్యవస్థ అవసరమన్న చర్చ 'ది రాజా సాబ్' ఘటనతో మళ్లీ మొదలైంది.

# డార్లింగ్ నువ్వు పుట్టినందుకు థ్యాంక్స్..



**హైదరాబాద్** టాలీవుడ్ సెన్సేషనల్ కాంబో అల్లు అర్జున్ మరియు సుకుమార్ మధ్య ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆర్య సినిమాతో మొదలైన వీరి ప్రయాణం పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్త గుర్తింపును తెచ్చుకుంది. నేడు సుకుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్భంగా అల్లు అర్జున్ భావోద్వేగపూరితమైన సందేశంతో తన మిత్రుడు, దర్శకుడికి శుభాకాంక్షలు తెలిపారు.నిహ్యాపీ బర్త్‌డే డార్లింగ్ సుకుమార్, ఈ రోజు నీకంటే నాకు ఇంకా ప్రత్యేకమని అల్లు అర్జున్ పేర్కొన్నారు. తన జీవితాన్ని మార్చిన రోజు ఇదేనని, తన కెరీర్‌కు దిశానిర్దేశం చేసిన వ్యక్తి సుకుమార్ అని కొనియాడారు. నా జీవితంలో నువ్వున్న ఆనందాన్ని మాటల్లో పూర్తిగా చెప్పలేనని, నువ్వు పుట్టినందుకు థ్యాంక్స్ అంటూ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.నిఆర్య సినిమా నుంచి పుష్ప వరకు తన ప్రతి విజయంలోనూ సుకుమార్ కీలక పాత్ర ఉందని గుర్తు చేసుకున్న అల్లు అర్జున్, తనపై నమ్మకం పెట్టిన దర్శకుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందేశం అభిమానులను ఆకట్టుకుంటూ భావోద్వేగంగా మారింది.

# అంతర్జాతీయ క్రికెట్‌లో కోహ్లీ మరో ఘనత..

## మూడో ఆటగాడిగా రికార్డు...



ప్రస్తుతం న్యూజిలాండ్ తో జరుగుతున్న తొలి వన్డేలోనూ కోహ్లీ ఖాతాలో ఒక అద్భుతమైన రికార్డ్ చేరింది. ఆదివారం (జనవరి 11) వడోదర వేదికగా ప్రారంభమైన మ్యాచ్ లో ఇండియా 300 పరుగుల టార్గెట్ ను ఛేజింగ్ చేస్తోంది. రోహిత్ శర్మ ఔటైన తర్వాత క్రీజ్ లోకి వచ్చిన కోహ్లీ తన 25 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అంతర్జాతీయ క్రికెట్ లో వేగంగా 28000 పరుగులను పూర్తి చేసుకున్న ప్లేయర్ గా చరిత్ర సృష్టించాడు.ఇన్నింగ్స్ 13 ఓవర్లో ఆదిత్య అశోక్ బౌలింగ్ లో ఫోర్ కొట్టిన విరాట్.. ఈ ఘనతను అందుకున్నాడు. అంతకముందు ఈ రికార్డ్ క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. 28 వేల పరుగులు చేయడానికి సచిన్ కు 644 ఇన్నింగ్స్ లు అవసరమయ్యాయి. మరోవైపు కోహ్లీ 624 ఇన్నింగ్స్ ల్లోనే ఈ మైల్ స్టోన్ చేరుకున్నాడు. శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సంగక్కర 28 వేల పరుగులు చేయడానికి 666 ఇన్నింగ్స్ లు తీసుకుని మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.ఈ మ్యాచ్ లో కోహ్లీ.. సంగక్కర రికార్డ్ కూడా బద్దలు కొట్టాడు. కోహ్లీ (28017లి) తన వ్యక్తిగత స్కోర్ 42 పరుగుల వద్ద సంగక్కరను (28016) వెనక్కి నెట్టి అంతర్జాతీయ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో రెండో స్థానంలో నిలిచాడు. 34357 పరుగులతో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ ఉన్నాడు.

# ఉత్కంఠ పోరులో కివీస్‌కు షాక్

## సిక్సర్‌తో భారత్‌ను గెలిపించిన రాహుల్..



ఇండియాలో జరిగిన మొదటి వన్డేలో కివీస్ మొదటి బ్యాటింగ్ చేసి 50 ఓవర్లకు 300 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన భారత్ దీటుగానే ఆరంభం చేసింది. రోహిత్ శర్మ వికెట్ పడగానే మరో వికట్ పడకుండా కోహ్లీ దిల్ జాగ్రత్త పడ్డారు. మంచి భాగస్వామ్యం నెలకొల్పి విజయానికి గట్టి పునాది వేశారు. ఇదిలా ఉంటే ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా..కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49)ను బౌల్డ్ అయ్యాక.. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. కాలి గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com